W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

12-4-2025







08

## రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.



02

## ధాన్యం ప్రభుత్వ కేంద్రాలకే విక్రయించాలి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు.



03

## పంటలు కొనకుండా రైతులను దగా చేసిన కాంగ్రెస్

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పంటలు నేలకొరిగేలోపే న్యాయం చేయండి
- గోలి మధుసూదన్ రెడ్డి హెచ్చరిక
- వైరాలో రైతుల బాధలు, ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతం చేసిన బీజేపీ నేతలు.
- వైరా నియోజకవర్గంలో పంటలను పరిశీలించిన బిజెపి నేతలు

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు



08

# భూ భారతి చట్టం ప్రజలకే అంకితం

**ఇందిరమ్మ ప్రభుత్వంలో భూ భారతి చట్టం**

- ధరణి పేరుతో దొర ఒక కోటి 57 లక్షల
- ఎకరాలను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టారు
- అంబేద్కర్ జయంతి రోజున సీ ఎం చేతుల మీదుగా ప్రారంభం
- పులుసుబొంత ప్రాజెక్టును సీఎం చేతులమీదుగా శంకుస్థాపన చేద్దాం
- సన్నబియ్యం ప్రతీ పేద కుటుంబానికి అందేలా ప్రభుత్వం పనిచేస్తుంది
- విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మణుగూరు, మహా

పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.. ఏజెన్సీ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు.. 13కోట్ల53 లక్షల రూపాయలతో బి.టి రోడ్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మౌలిక వసతులు, అదనపు తరగతి గదులు నిర్మాణం, గొల్ల కొత్తూరు వద్ద హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం,ఉప్పాక బ్రిడ్జి , పినపాకలో నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.

మహా పత్రిక



# ధాన్యం ప్రభుత్వ కేంద్రాలకే విక్రయించాలి

**ముదిగొండ, ఏప్రిల్ 11:మహా:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు తమ కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మధ్యవర్తులకు, దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ కూడా లభిస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ఒక్కొక్క హామీని క్రమంగా అమలు చేస్తూ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని రాయల నాగేశ్వరరావు అన్నారు. గతంలో రైతులు వడ్లను దళారులకు అమ్మి తీవ్రంగా నష్టపోయిన అనుభవాలు ఉన్నాయని, ఇకనైనా ఈ మోసాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వంపై విశ్వాసం చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవేందర్, వినోద్, మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం బోనస్

**రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయిస్తే పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధర లభించటంతోపాటు, నిబంధనల ప్రకారం బోనస్ కూడా పొందగలుగుతారని, సన్న వరి, దొడ్డు వరిలో తేడా లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని వారు వివరించారు. రైతులకు ప్రభుత్వ విధానాలు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ సమన్వయంతో నడవాలని సూచించారు.**

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహశీల్దార్ సునీత

**ముదిగొండ ఏప్రిల్ 11 మహా:** ధాన్యం దిగుమతులలో పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న రైస్ మిల్ యాజమాన్యం అవకత వకులకు పాల్పడుతున్నారని సమాచారం మేరకు తాహశీల్దార్ కొక్కుల సునీత ఎలిజి బెత్ శుక్రవారం సువర్ణాపురం రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించి పరిశీలిం చారు. ఈసందర్భంగా మిల్లులో ఉన్న ధాన్యం బస్తాలను పరిశీలించి పలు రికా ర్డులను తనిఖీ చేశారు. ధాన్యం బస్తాల దిగు మతుల్లో అవకతవకులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాహశీల్దార్ సునీత ఎలిజిబెత్ మిల్లు యాజమాన్యాన్ని హెచ్చరించారు.



## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం



**ముదిగొండ - మహా:** ముదిగొండ మండల పరిధిలో ఉన్న గోకినపల్లి గ్రామం శుక్రవారం ఒక ప్రత్యేక సందర్భానికి వేదికైంది. గ్రామానికి చెందిన గుగులోతు క్రాంతి దంపతులు ప్రభుత్వ రేషన్ ద్వారా పొందిన 24 కిలోల సన్నబియ్యంతో భోజనాన్ని సిద్ధం చేసి, ప్రభుత్వ ప్రతినిధులను తమ ఇంటికి ఆహ్వానించారు. వారి ఆహ్వానానికి స్పందించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గోకినపల్లికి చేరుకొని గుగులోతు కుటుంబంతో కలిసి భోజనం చేశారు. భోజన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమ్మినేని రమేష్ బాబు, పసుపులేటి దేవేందర్, గోకినపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం- మహా:** ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకు నేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి 28 మందికి రూ. 10.7 లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో..: టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్. ఇమామ్ భాయ్, నాయకులు గోనెల భుజంగరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, పాపా నాయక్, చారి, ఏసు, మాజీద్, ఎన్. వెంకటేశ్వర్లు, రామ్మూర్తి నాయక్, మల్లెల నాగేశ్వరరావు, తొగర శ్రీను, దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు



**ఖమ్మం - మహా:** ఎమ్మెల్సీ , బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విధానం, మరియు కులవ్యవస్థను ఎదుర్కొన్న ధైర్యం, ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడానికి చేసిన కృషి గురించి ప్రత్యేకంగా చెప్పారు, ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా పూలే ఆశయాలను కొనసాగించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎదుర్కొందాం



**ఖమ్మం - మహా:** ప్రజల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పాలక పక్షం విధానాలను ఎదుర్కోవాలని జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఘటన అవసరం రాజ్యాంగ విధానాలను అపహాస్యం చేస్తూ, ప్రజా విలువలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్న అధికార పక్షానికి వ్యతిరేకంగా “బాపూజీకి జై, అంబేద్కర్‌కు జై, రాజ్యాంగానికి జై” అనే నినాదాలతో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. పట్టణంలోని నలబైఏడు, ముప్పైఐదు ప్రాంత విభాగాలలో పార్టీ శ్రేణులు ఉద్యమానికి రంగం సిద్ధం చేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధిపతి రాయల నాగేశ్వరరావు,ఖమ్మం పట్టణ పాలక సంస్థ చైర్‌పర్సన్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ విభాగాధ్యక్షుడు , మూడవ పట్టణ ప్రాంత సమన్వయకర్త యర్రం బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో, నాయకులు నాళం సతీష్, యూసుఫ్, వెన్నా పండు, బాలిని శ్రీనివాస్ మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, కన్నం ప్రసన్నకృష్ణ, ముస్తఫా రఫీద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా పంట నష్టం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 11, మహా:** మండలంలోని పలు ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా సాయంత్రం వేళ ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఉరుములు, మెరుపులతో విరుచుకుపడుతున్నాయి. అకాలంగా పడుతున్న వర్షాలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. మామిడి, వేరుసెనగ, మిర్చి తదితర పంటలు తడిసిముద్దయి నేలకొరిగాయి. వర్షపు నీరు పొలాల్లో నిలిచి పంటలు పాడయ్యే పరిస్థితి నెలకొంది. వానలతో వృక్షాలు విరిగిపడి రహదారులపైకి వాలిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగొడ్డుగూడెం, అనంతారం, వేదాంతపురం రహదారులలో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. రామన్నగూడెం సమీపంలోని టేకుప్లాంటేషన్ వద్ద ఓ చెట్టు కరెంట్ స్తంభంపై వాలిపోవడం స్థానికులను కలవరపెడుతోంది.

## సామాజిక ఉద్యమ నేత పూలే



**వైరా - మహా:** అణగారిన వర్గాల కోసం విద్యను ఆయుధంగా మలచిన సామాజిక ఉద్యమ నేత పూలే అని, దోపిడీ రహిత సమాజం కోసం జీవితాంతం ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శుక్రవారం పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పార్టీ జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ధర్నా



**వైరా - మహా:** మండల పరిధిలో గల పాలడుగు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన ధర్నా చేయడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలో గల స్థానిక సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే అధ్యయనం చేయడం జరిగిందని ఆయన అన్నారు. సంవత్సర కాలం నుండి మిషన్ భగీరథ మంచినీరు రాక త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా చాలాకాలం నుండి వీధిలైట్లు వెలగక రాత్రి సమయంలో గురవుతున్నారని అన్నారు. ఉగాది పని అందరికీ కల్పించడం లేదు, ఉపాధి బిల్లులు చాలా కాలం నుండి రావడం లేదు, పంచాయతీ కార్మికులకు వేతనాలు అందడం లేదు అదేవిధంగా అంతర్గత రోడ్లు గుంతల పడి వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా తయారయ్యాయి, అట్టి రోడ్లను సిసి రోడ్లు వేయాలి పాలడుగు గ్రామం నుండి రాపల్లి గ్రామం కు వెళ్లే రోడ్డు నిర్మాణం చేయాలి. గ్రామంలో రేషన్ కార్డులు సమస్య, వృద్ధాప్య వితంతు పెన్షన్ల సమస్య, ఒంటరి మహిళల పెన్షన్ సమస్య పై సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ ఆందోళన ధర్నా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సమస్యలు అన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 11, మహా:** ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు తగ్గుతుంటే... భారతదేశంలో మాత్రం గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ మోడీ ప్రభుత్వం సామాన్యులపై మోయలేని భారం మోపుతోందని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆరోపించింది. పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ %-% 2014 నుంచి ఇప్పటి వరకు మోడీ పాలనలో నిత్యావసరాలు, ఇంధన ధరలు అమాంతం పెరిగిపోయాయి. పెరిగిన ధరలతో దేశ ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, కుంజ అర్జున్ రావు, ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులనుదగాచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- పంటలు నేలకొరిగేలోపే న్యాయం చేయండి
- గోలి మధుసూదన్ రెడ్డి హెచ్చరిక
- వైరాలో రైతుల బాధలు, ప్రభుత్వ నిర్లక్ష్యం
- బహిర్గతం చేసిన బీజేపీ నేతలు
- వైరా నియోజకవర్గంలో పంటలను పరిశీలించిన బిజెపి నేతలు

**వైరా, ఏప్రిల్ 11.మహా:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల, వైరా, ఎన్కూర్ మండలాల వ్యవసాయ పొలాల్లో చోటుచేసుకున్న వాస్తవ పరిస్థితులను బీజేపీ నేతలు స్వయంగా పరిశీలించారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, రాష్ట్ర నాయకుడు చిలుకూరు రమేష్ నేతృత్వంలో బీజేపీ బృందం రైతుల మధ్యకు వెళ్లింది. మొక్కజొన్న, వరి ధాన్యంతో నిండిన పొలాలను పరిశీలించిన నేతలు, రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి బాధలను అర్థం చేసుకున్నారు."మేము పండించాం... కానీ అమ్మలేక మేమే మునిగిపోతున్నాం" అని రైతులు గుండెను పిండేసేలా వివరించిన వేదన నేతలను కదిలించింది. కొన్ని చోట్ల వర్షం కారణంగా ధాన్యం తడవకుండా రైతులు ట్రాక్టర్ల మీద, ఇంటి ముందర చెట్ల నీడలో దాచిన దృశ్యాలు చలించించాయి. ఈ దృశ్యాలను చూసిన నేతలు ప్రభుత్వాన్ని తీవ్రంగా ధ్వజమెత్తారు. వర్షాభావం, కూలీల సమస్యలు, ఖర్చుల భారంతో ఇప్పటికే బాధపడుతున్న రైతులు, పంట చేతికి వచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో విలవిలలాడుతున్నారని నేతలు పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ నాయకులు రైతుల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామని తెలిపారు. పంటలు రైతుల భవిష్యత్తు, వారి కుటుంబాల జీవనాధారమని గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలని, లేదంటే బీజేపీ తీవ్ర ఉద్యమానికి దిగుతుందని హెచ్చరించారు. కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కనీస మద్దతు ధర లేకుండా కొనుగోలు జరుగుతుండటంతో రైతులకు నష్టమే మిగులుతోందని వాపోయారు. కొందరు మధ్యవర్తులు ధాన్యాన్ని తక్కువ ధరలకు కొంటున్నారని, అయితే ప్రభుత్వం మాత్రం ధాన్యాన్ని తీసుకునే మొగ్గు కూడా చూపడం లేదని విమర్శించారు. స్థానిక అధికారుల వద్దకు వెళ్లినా వారి స్పందన కేవలం మౌనమేనని ఆయన పేర్కొన్నారు. పర్యటన అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ, పల్లె స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కొరత, మద్దతు ధరపై అవిశ్వాసం, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు పేరుకే ఉన్నాయని, వాటి ద్వారా రైతులకు లాభం కాకుండా అవినీతి పెరిగిందని ఆరోపించారు.



మహా పత్రిక
ANN తెలుగు



# రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**ఖమ్మం, ఏప్రిల్ -11,మహా:** రైతన్నలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను మెల్ల, మెల్లగా మాని వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలో ఆంధ్రా బ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై క్షేత్ర స్థాయిలో రైతులతో ఇంటారాక్ట్ అవుతున్న సమయంలో మనకు పూర్వపు జనరేషన్ తాతలు, బామ్మలు మన కంటే మంచి ఆరోగ్యంతో ఉండటం గమనించామని అన్నారు. నేడు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతుల ఆరోగ్యం కన్నా ముఖ్యమైన అంశం మరొకటి లేదని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ రైతుల కోసం మాత్రమే ఉందని, రైతుల కష్టాలను తొలగింపుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నమ్మకం కోల్పోవద్దని, మా స్థాయిలో ఉన్న సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తామని అన్నారు. రైతులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, చెడు అలవాట్లను వదిలి వేయాలని కలెక్టర్ సూచించారు. లంగ్స్, లివర్ కిడ్నీ వంటి శరీర అవయవాలను మనం కాపాడుకోవాలని, ఇప్పటికే కాలుష్యం కారణంగా కొంతమేర ఆహారం కలుషితం అవుతుందని, దీనికి చెడు అలవాట్లు తోడైతే ఆరోగ్యం మరింత క్షీణిస్తుందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. మనం తినే ఆహారంపై తప్పనిసరిగా శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో ఉన్న యువకుల ఆహారపు అలవాట్లు గమనించాలని, పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని, వారికి చెడు అలవాట్లు ఏవైనా ఉన్నాయోమో అని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సరైన మార్గంలో నడపాలని, ఆరోగ్యానికి మించి ఆస్తి మనం ఏమి ఇవ్వలేమని, ఆరోగ్యం, చదువు ఇది మాత్రమే మన పిల్లలకు మనమిచ్చే ఆస్తులను కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబిఎఫ్ఎస్ఎస్ఎస్ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం రూరల్ ఎంపిడివో కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న కేంద్రం

**ముదిగొండ ఏప్రిల్ 11 మహా:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం అవహేళన చేస్తుందని గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ సన్నహాక సమావేశం మండల పరిధిలో వెంకటాపురం ఆర్కే ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జైబాపు,జైభీమ్,జై సంవిధాన్ అభియాన్ యాత్రను మండలం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. బిజెపి పదేళ్లుగా దేశంలో



ప్రజాస్వామ్య విధానాలు లేకుండా పాలన చేస్తుందని రాయల మండిపడ్డారు.జైబాపు జైభీమ్,జైసంవిధాన్ యాత్ర రాజ్యాంగంతోపాటు,ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో డిసిసి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,బిసి సెల్ మండల అధ్యక్షులు పల్లపాటి కృష్ణ నాయకులు పసుపులేటి దేవేందర్,సామినేని వెంకటేశ్వరరావు, మల్లెల అజయ్ కుమార్,ఇలవల పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలగూడెంలో విద్యుత్ సమస్యను తీర్చిన మంత్రి

**కూసుమంచి, ఏప్రిల్ 11, మహా:** కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామంలోని కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సమస్యతో బాధపడుతున్న ము త్యాల గూడెం గ్రామ వాసులకు రాష్ట్ర రెవి న్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్



కార్యాలయం ఇన్చార్జి తంబురు దయాకర్ రెడ్డి ఈ సమస్యను తీర్చారు. ముత్యాలగూడెం గ్రామంలోని కొన్ని బజార్లు, కొన్ని ఇండ్లు కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సమస్యలతో చాలా బాధపడుతున్నారు. ఈ విషయం మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి 30 విద్యుత్ స్తంభాలను, విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య ను తీర్చారు. ఈ విద్యుత్ సమస్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మంకెన వాసు దగ్గర ఉండి పనులు చేయించారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

**కారేపల్లి, మహా:** చలో వరంగల్,ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు సింగరేణి మండలం నుండి పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని వైరా మాజీ శాసనసభ్యుడు,ఆపార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ మదన్ లాల్



పేర్కొన్నారు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ల ఆదేశాలతో బహిరంగ సభ సందర్బంగా శుక్రవారం ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని,నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ఎస్‌కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, హనుమకొండ రమేష్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్,జడల వసంత, మాజీ సర్పంచులు, అజ్మీర్ నాగేశ్వరరావు, గుగులోత్ సక్రు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి

**కూసుమంచి, ఏప్రిల్ 11, మాహా:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లో తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో.. బహుజన నాయకుల సమక్షంలో... పూలే 198వ జయంతి సందర్బంగా ఆయనకు నివాళులర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా తెలంగాణ బీసీ సంఘం పాలేరు



నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున మాట్లాడుతూ.. సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో... తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున, దళిత బహుజన నాయకులు కొమ్ము ప్రసాద్, గిరిజన నాయకులు లింగన్న జాదవ్, బంజారా నాయకులు మంగ్య నాయక్, కమ్యూనిస్ట్ నాయకులు నర్సిరెడ్డి నాగిరెడ్డి, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

# గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే

**బోనకల్,మహా:** సామాజిక ఉద్యమ మార్గదర్శి,బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడి,మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన



చిత్రపటానికి తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు.స్త్రీ విద్య,సమాజిక న్యాయం కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జె.మైథిలి,యుడిసీ, సర్వేయర్ కృష్ణమూర్తి,జూనియర్ అసిస్టెంట్స్ కృష్ణార్జున రెడ్డి,రంజిత,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

05

FOLLOW: @ANNTELUGU

12-4-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు

## ఆదివాసి కాంట్రాక్టర్‌ను బెదిరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



మహా భద్రాచలం: భద్రాచలం గ్రామపంచాయతీ ఆశీల కాంట్రాక్టర్ పూనెం కృష్ణ దొరపై కొంతమంది వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు, దౌర్జన్యాలకు పాల్పడడంపై ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివాసి సీనియర్ నాయకులు పూనెం వీరభద్రం మాట్లాడుతూ,ఆదివాసి తెగకు చెందిన పూనెం కృష్ణ దొరకు ఆశీల కాంట్రాక్టు దక్కడంపై జీర్ణించుకోలేక లంబాడ కులానికి చెందిన కొందరు వ్యక్తులు ఆశీల పనులు చేయనివ్వకుండా అడ్డుకుంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడడం సరికాదని, ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను కొనసాగిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యడంలో భాగంగా భద్రాచలం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్యవేదిక నాయకులు పూనెం వీరభద్రం,పాయం రవివర్మ, ముర్ల రమేష్ రెడ్డి, గుండు శరత్ బాబు, పూనెం నాగేశ్వరరావు, జగ్గా పుల్లయ్య, కోర్స చిన్న బాబు దొర పాల్గొన్నారు.

## న్యాయం చేయండి



మహా భద్రాచలం: చర్ల మండలంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. సత్యనారాయణపురం పి.హెచ్. సి లో ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న గిరిజన మహిళ పై చర్ల మండల కేంద్రం లో మెడికల్ షాపు నిర్వహిస్తున్న రమేష్ లైంగిక వేధింపులతో పాటు భౌతిక దాడులకు పాల్పడ్డ సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది.అతని వేధింపులు భరించలేని ఆశ వర్కర్ రమేష్ భార్య, అత్తకి పిర్యాదు చేసింది.దీంతో విచక్షణ కోల్పోయిన రమేష్ తన ఇంట్లో వారికి ఎందుకు చెప్పావంటూ డ్యూటీలో ఉన్న ఆశా వర్కర్ పై దుర్భాసలాడుతు భౌతిక ధాడి చెయ్యడం తీవ్ర సంచలనంగా మారింది. భాధితురాలు మండల కేంద్రమైన చర్ల పోలీస్ స్టేషన్లో లో పిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం భద్రాచలం ఏ ఎస్ పి కి పిర్యాదు చేసింది. రమేష్ వలన ప్రాణ హాని ఉందంటూ, తనను రక్షించాలని, రమేష్ పై చర్యలు తీసుకోవాలని ఏ ఎస్ పి ని కోరినట్లు భాధిత మహిళ మీడియా కి వెల్ళడించారు.

## ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



మహా భద్రాచలం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం – భద్రాచలంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలనునిర్వహించు కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి రక్త హీనత పుట్టుకతో సంక్రమిస్తుందని, వారి చికిత్స కొరకు క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను బట్టి 2లేదా 3 నెలలకు ఒకసారి వారికి రక్తం ఎక్కించి కాపాడాల్సి ఉంటుందని, ప్రజలు రెడ్ క్రాస్ అందిస్తున్న ఉచిత సేవలను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## సింగరేణి ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలి



భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11 (మహా): సింగరేణి ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సిఎంఒ) గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్. ఇందులో భాగంగా పలు అంశాలపై ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన సిఎంఒ అమలు దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడికల్ బోర్డు నిర్వహణ పారదర్శకంగా నిర్వహించి మెడికల్ బోర్డులో కార్మికులకు నష్టం వాటిల్లకుండా న్యాయం చేయాలని అన్నారు. మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలని, చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యంతో పాటు పౌష్టికాహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ సభకు దండుకట్టండి

## గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర




మహా భద్రాచలం: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జి మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. బి ఆర్ ఎస్ శ్రేణులు కష్టపడి గెలిపిస్తే.. భద్రాచలం ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయని,. ఆ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం అని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని,కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ, వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహా మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మి, సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే




భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11 (మహా): సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతి రావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేదుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేదుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హస్తం పాలన అస్తవ్యస్థం

## జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు విమర్శ

**ముదిగొండ ఏప్రిల్ 11 మహా:** రాష్ట్రంలో హస్తం పాలన అస్తవ్యస్తమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో చితికిపోతున్న తెలంగాణ ప్రజలు మళ్లీ కేసిఆర్ పాలనే కోరుకుంటున్నారని జడ్పీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం ముదిగొండలో శుక్రవారం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని లింగాల పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతూ ప్రజలను దగా చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ,రైతు భరోసా విషయంలో మాయమాటలు చెపుతూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన



హెచ్చరించారు.27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మండలంలోని ప్రతి గ్రామము నుండి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లింగాల కమల్ రాజు కోరారు.మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రథమ సంవత్సరంలోనే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరిగిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు తుంగలో తొక్కి సరికొత్త పథకాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలాడుతుందన్నారు.అనంతరం చలో వరంగల్ పోస్టర్స్ ను పార్టీ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు.ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి గడ్డం వెంకట్,మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్కె ఖాజా, నాయకులు పోట్ల ప్రసాద్,పచ్చా సీతారామయ్య, ఎర్ర వెంకన్న,బత్తుల వెంకట్రావు, పడిశాల భద్రయ్య,ఓరుగంటి నాగేశ్వరరావు, సామినేని నాగేశ్వరరావు,సామినేని సతీష్, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

## నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

**ఖమ్మం ఏప్రిల్ -11, మహా:** నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు.




చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, చిన్న, చిన్న సాధన లకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకో వాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలనీ, ఐఏఎస్, ఐపిఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు.

## సాంఘిక సమానత్వ సాధనే పూలేకు నిజమైన నివాళి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 11 (మహా):** మహాత్మా జ్యోతిరావ్ పూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం పేర్కొన్నారు. సింగరేణి భవన్లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



## నవీన్‌కు నివాళులర్పించిన గోపాలరావు

**కూసుమంచి, ఏప్రిల్ 11, మహా:** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామానికి చెందిన బత్తుల నవీన్ గత కొంతకాలంగా జుమోటో కంపెనీలో సేల్స్ మ్యాన్ గా పనిచేస్తున్నాడు గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ కిమ్స్ కి తరలించగా చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కావటం జరిగింది వెంటనే అతను అవయవాలను దానం చేయడం జరిగింది ఈరోజు పెరిక సింగారం గ్రామంలో బత్తుల నవీన్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్నేహితులు బంధువులు ఘనంగా నివాళులర్పించారు పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరు గోపాలరావు జుమోటో కంపెనీ మేనేజర్ యాసీన్ లక్ష్మీనారాయణ కందునూరు ఏడుకొండలు నరేష్ వీరబాబు కుంచాల గోవర్ధన్ వల్లపు వెంకటేశ్వర్లు బండారు శీను పాల్గొన్నారు



## అంగన్‌వాడీలలో పౌష్టికాహారం ప్రదర్శన

**కారేపల్లి, మహా:** పౌష్టికాహారంతోనే పిల్లల శారీరక, మానసిక వికాసం కల్గుతుందని ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్లు గీతాబాయి, రాధ, ఎం.రమణ, మాలతికుమారిలు అన్నారు. పోషణ్ అభియాన్ పక్షోత్సవాలలో భాగంగా గాదెపాడు, గిద్దవారిగూడెం ఈట్యాతండా లోగల అంగన్‌వాడీ కేంద్రాలలో లబ్దిదారులకు పోషకాహారం, 1000 రోజుల ప్రణాళికపై అవగాహన కల్పించారు. ఇంటిలో లభించే ఆహార పదార్థాలతో పౌష్టికాహార వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన ప్రత్యేక పౌష్టికాహారం అందించాలని సూచించారు. నిర్ణీత సమయంలో గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతకు ముందు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, లబ్దిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఎన్‌ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.,



## ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం అర్బన్ - మహా:** నాయి బ్రాహ్మణ సంఘ నగర అధ్యక్షుడు జగదీష్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆయన అభిమానులు,సంఘ సభ్యులు, సహచర జర్నలిస్టులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. తొలుత సరిత క్లినిక్ సెంటర్లోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నందు సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందిస్తూ అనంతరం జగదీష్ పుట్టిన రోజు సందర్భంగా వందనం గ్రామంలోని ఇటీవల కాలంలో మరణించిన మంచికంటి రాములు,నేరడ గ్రామానికి చెందిన శ్రీపతి రాములు,ఖమ్మం నగరంలోని చెరువు బజారుకు చెందిన మేడిపల్లి రాము కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యవసర సరుకుల తో పాటు 25 కేజీల బియ్యం అందించారు.ఈ సందర్భంగా మన సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.



మహా పత్రిక
ANN తెలుగు

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



**మధిర ఏప్రిల్ 11 మహా:** నియోజకవర్గ బీ.ఆర్.యస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లింగాల కమల రాజు, కొండబాల కోటేశ్వరావు స్థానిక పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోలో 420 డిక్లరేషన్లు అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు హస్తం పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ గతంలో కెసిఆర్ ఇచ్చిన పథకాలను కూడా కోల్పోయి చితికి పోతున్న యావత్ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు అన్నారు పేద ప్రజలను మధ్యతరగతి చిన్న సన్నకారు రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా రజతోత్సవ సమావేశం జరుగుతుంది అన్నారు బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్రం



**కూసుమంచి, ఏప్రిల్ 11 మహా:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచి ప్రజలపై రూ .3700 కోట్ల భారం వేసిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనం నుండి మండల కేంద్రం వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంపుతో పాటు పెట్రోల్ ఉత్పత్తులపై ప్రత్యేక సర్ చార్జీల పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేసి ఆ సొమ్మును కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడు తుందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానం ప్రజలకు తీసు కెళ్లాలని పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అధికారంలోకి రాకముందు రూ.380 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ .905 కు పెరిగిందని అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## కోల్డ్ స్టోరేజ్ యజమానులతో ఏఎంసీ చైర్మన్ సమావేశం



**మధిర ఏప్రిల్ 11 మహా:** మార్కెట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన మార్కెట్ పరిధిలో ఉన్న అన్ని కోల్డ్ స్టోరేజ్ యజమానులు, ట్రెడర్స్ సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనుమతితో మధిర మార్కెట్ యార్డ్ ను రెగ్యులర్ చేయుట గురుంచి ఈ సందర్భంగా వారు చర్చించారు. అంతే కాక ట్రేడర్లు అందరు తప్పని సరిగా ట్రెడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. రెగ్యులర్ మార్కెట్ చేయుట వలన ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులకు న్యాయం జరుగుతుందని ఏ ఒక్క రైతు పండించిన పంట ఇబ్బంది పడకుండా అమ్ముకొనుటకు అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ చంద్రశేఖర్ సూపర్వైజర్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




# భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

## వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం - మహా:** సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... హనుమాన్ జయంతి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సెక్టార్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ర్యాలీ నిర్వహించే ప్రాంతాల్లో సెక్టార్ ఆఫీసర్లు పర్యటించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపధకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ బెట్టింగ్, మోసాలు , లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్దానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్ అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన మంత్రి పొంగులేటి

**మణుగూరు, మహా:** పినపాక నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు.బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు మరియు పినపాక మండలాల్లో శుక్రవారం పర్యటించారు.మంత్రి పొంగులేటి నేరుగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 30 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అక్కడే విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి , ఆయన చేసిన సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో భూ భారతి 2025 చట్టం తో తెలంగాణ లోని సన్నకారు రైతులకు, భూ సాములకు న్యాయం చేకూరుతుందని, 16 నెలల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేర్చుకుంటు వెళుతున్నామని అన్నారు. అక్కడినుండి మణుగూరు మండలంలోని బావి కూనవరం గ్రామానికి చెందిన గిరిజన మహిళ సన్న బియ్యం లబ్ధిదారురాలైన వంక శివలక్ష్మి అనే మహిళ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి మంత్రి భోజనం చేశారు.



# భూ భారతి చట్టం ప్రజలకే అంకితం



**మణుగూరు, మహా :** పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.. ఏజెన్సీ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు.. 13కోట్ల53 లక్షల రూపాయలతో బి.టి రోడ్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మౌలిక వసతులు, అదనపు తరగతి గదులు నిర్మాణం, గొల్ల కొత్తూరు వద్ద హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం,ఉప్పాక బ్రిడ్జి , పినపాక లో నూతన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.మణుగూరు ప్రజాభవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలను గత దొర పాలన లో ప్రవేశ పెట్టిన ధరణి తో రైతులకు అన్యాయం జరిగిందని ఇందిరమ్మ ప్రభుత్వం లో 2025 భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని.. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న హైదరాబాద్ లోని శిల్పా కళావేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రతీ రైతు కు న్యాయం చేకూరుతుందని తెలిపారు.దొర పాలన లో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ అ కుంగి పోయిన తెలంగాణ రైతులు పంటలు పండిచారని రైతులకు అభినందనలు తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒకటి, అర పెండింగ్ లోఉన్న మాట వాస్తవమే అని ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా అన్ని నెరవేరుస్తామని , సన్న బియ్యం కూడా ప్రతి పేద కుటుంబానికి అందేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రభుత్వం పై ఎంతమంది ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల దీవెనలు ఉన్నంత కాలం ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో ఎన్నో సంవత్సరాలుగా కలగా మిగిలిన పులుసు బొంత ప్రాజెక్ట్ ని త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేద్దామని,పోడు పట్టాల సమస్య తో పాటు అన్ని నెరవేర్చేలా ప్రభుత్వం పని చేస్తుందని, అలాగే ఏజెన్సీ లో గిరిజనేతరులు ఏదురుకొంటున్న సమస్యల పరిష్కరిస్తామని ఇక్కడి గిరిజనులు, గిరిజనేతరులు రెండు కళ్ళు లాంటి వారని అన్నారు.పేద ప్రజలకోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు.ధరణిని ప్రవేశపెట్టిన దొర ఒక కోటి 57 లక్షల ఎకరాలకు విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిందన్నారు.సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలు



**తల్లాడ, ఏప్రిల్, 11( మహా):** తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలు నిర్వహించనున్నామని స్వయంభు శ్రీ వెంకట చలపతి స్వామి వారి దేవస్థానం ఆలయ కమిటీ తెలిపారు. శ్రీ భవాని ఆల్మరేల్ మంగ లక్ష్మి సమేత కుర్నవల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుర్నవల్లి గ్రామంలో ఐదు రాష్ట్రాల కబడ్డీ పోటీలను గురు, శుక్రవారం, శనివారం ఆలయ చైర్మన్ ఐలూరి శేసిరెడ్డి ప్రారంభించారు.12న ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా శీలం చిన్న బస్వి రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ దంపతులు ముని మనవడైన శీలం బసవ ప్రహ్లాద రెడ్డి ఏర్పాటు చేయనున్నారు. శనివారం ఐదు గంటలకు సుప్రభాత సేవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు సేవకాలం నివేదిన తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలతో పాటు శ్రీ భవాని అల్మెల్ మంగ లక్ష్మి సమేతంగా శ్రీ వెంకట చలపతి స్వామి వారి తిరుణాల కార్యక్రమ మహొత్సవము నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే



**మధిర ఏప్రిల్ 11 మహా:** అమరజీవి ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించాలంటే విద్య ఆయుధంగా పనిచేస్తుంది అన్నారు. విద్యను క్రింది కులాలకు అందించుటకు ఆయన యనలేని కృషి చేశారని తెలిపారు. సామాజిక అసమానతలు రూపుమాపటానికి ఉద్యమించారు అని వారి స్పూర్తితో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పాపినేని రామ నరసయ్య తేలపోలు రాధాకృష్ణ మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్రరావు, వడ్రానపు మధు,షేక్ ఉద్దండు సాహెబ్ ఎలిజాల గోపి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి

**చింతకాని ఏప్రిల్ 11, (మహా):** ఖమ్మం జిల్లా చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర ఉపేందర్ అధ్యక్షతన మహాత్మా పూలే గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ.... అంటరాని తనానికి వ్యతిరేకంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగానే ఎన్నో ఉద్యమాలు నిర్మిస్తూ... గొప్ప సంఘసంస్కర్తగా చరిత్రలో మిగిలిపోయిన మహనీయుడని, పేదల పాలిటి మహాత్మా అని గుర్తు చేశారు. చదువుతూనే సమాజాభివృద్ధి జరుగుతుందని గ్రహించిన ఆయన మహిళలకు చదువుకునే హక్కు లేని రోజుల్లో తన సొంత భార్య అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పి, తన చేత ఎంతోమంది మహిళలను చదువుకునేలా చేసిన గొప్ప దార్శ నికుడని, కుల, మత, వర్గ, లింగ బేధాలు లేని గొప్ప సమాజం వైపు నడవాలని, విద్య ద్వారానే సమాజంలో మూఢనమ్మకాలు తొలగిపోతాయని, ప్రజలంతా సామాజికంగా, ఆర్థికంగా బలపడతారని, విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తూ సమాజాన్ని చైతన్యం చేశారని కొనియాడారు. అలాగే ఈనెల 13వ తారీకు ముదిగొండ మండలం, వల్లభి గ్రామంలో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ గార్ల విగ్రహాల ఆవిష్కరణకు వస్తున్నటువంటి లికృష్ణ మాదిగలిగారి పర్యటనను మండలంలోని అన్ని గ్రామాల ఎంఆర్పిఎస్ కేడర్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్, విద్యార్థి నాయకుడు గుండ్ల రాంబాబు, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.



## చెరువు ప్రమాదంలో మృతి చెందిన వారికీ నివాళి

**బోనకల్,మహా:** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో ఇటీవల చెరువులోపడి ప్రమాదవశాత్తు చనిపోయిన పటాన్ యూసుఫ్ ఖాన్ కరీం ముల్లాకి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరావు మాజీ సర్పంచులు పారా లక్ష్మి నారాయణ,మర్రి తిరుపతిరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు,గఫూర్ ఖాన్,కరీం ఖాన్ సయ్యద్ గ్రామం పార్టీ కార్యదర్శి బండి నాగేశ్వరావు ఎస్ కే కాశీం దాదేసాహెబ్ అల్లిక లక్ష్మీనారాయణ,అల్లిక ఆబ్బయ్య,బుంగ అంజయ్య బందం శ్రీనివాసరావు ఏసుపోగు బాబులు వారికి నివాళులర్పించారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



**మణుగూరు, మహా:** మణుగూరు మున్సిపాలిటీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐదు రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్నారు.బకాయిలు మరియు ఇతర సమస్యలపై కార్మికుల ఐక్యంగా పోరాటం చేశారు. ఏరియర్స్ మూడు నెలలు పీఎఫ్ రూ 15 లక్షలు ప్రమాదంలో చనిపోతే ఖర్చులు నిమిత్తం రూ 20000 లు చనిపోయిన ఇంట్లో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్లపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించడంతో కార్మికులు సమ్మె విరమించారు.ఈ సందర్భంగా కార్మికులు కమిషనర్ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల కార్మిక చట్టాల పట్ల పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని కార్మికులకు ఐక్యత పోరాటంతోనే ఎన్నో విజయాలు సాధించవచ్చని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ సి ఐ టి యు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిశాల రాములు, సిపిఎం సీనియర్ నాయకులు ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు పల్లపు నాగేశ్వరరావు ,దుర్గయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.